# PRESS CLIPPINGS

| | | | | | |
|---|---|---|---|---|---|
| **Name of the newspaper:** | **ANDHRAJYOTHI** | **Date:** | **2025-07-25** | **Edition:** | TIRUPATI Pg.4 |
| **English translated title of news:** | Nitrogen gas pipeline to be installed in Sri City | | | | |
| **KEYWORDS** | - | | | | |

## శ్రీసిటీలో నైట్రోజన్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు

● నోవా ఎయిర్‌తో ఒప్పందం

సత్యవేడు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): శ్రీసిటీలో గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటులో భాగంగా నోవా ఎయిర్ టెక్నాలజీస్‌తో యాజమాన్యం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు నోవా ఎయిర్ సంస్థ సొంతంగా పైప్‌లైన్ వ్యవస్థ, ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణ చేపట్టనుంది. శ్రీసిటీలో పారిశ్రామిక అవసరాలకు అంతరాయం లేకుండా దశలవారీగా ఈ ప్రాజెక్టు అమలుకానుంది. శ్రీసిటీని పారిశ్రామిక మౌళిక సదుపాయాలకు ఉత్తమ నమూనాగా మార్చే ప్రయాణంలో నోవా ఎయిర్‌తో భాగస్వామ్యం మరో ముందడుగుగా శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి ఆవిష్కరణ, సుస్థిరత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందించాలన్న తమ నిబద్ధతను ప్రతిబింబిస్తోందని తెలిపారు. ఈ ఒప్పందం పట్ల నోవా ఎయిర్ టెక్నాలజీస్ ఎండీ అండ్ సీఈవో గజానన్ సబార్ సంతోషం వ్యకం చేశారు. అభివృద్ధి చెందిన దేశాలలోని సెజ్‌లకు పరిమితమైన యుటిలిటీ పైప్‌లైన్ నెట్‌వర్క్ సదుపాయం భారతదేశంలో ఈ తరహా చొరవ ఇదే ప్రథమం కావచ్చని వ్యాఖ్యానించారు.

| SRI CITY | PRESS CLIPPINGS | | | | |
|---|---|---|---|---|---|
| **Name of the newspaper:** | **EENADU** | **Date:** | **2025-07-25** | **Edition:** | MAIN Pg.2 |
| **English translated title of news:** | Sri City sign agreement with Nova Air for construction Nitrogen gas pipeline | | | | |
| **KEYWORDS** | - | | | | |

# నైట్రోజన్ గ్యాస్ పైపులైను నిర్మాణంపై 'నోవా ఎయిర్'తో శ్రీసిటీ ఒప్పందం

శ్రీసిటీ(వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: నైట్రోజన్ గ్యాస్ పైపులైన్ నిర్మాణానికి నోవా ఎయిర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో శ్రీసిటీ గురువారం ఒప్పందం చేసుకుంది. తద్వారా శ్రీసిటీ పారిశ్రామికవాడలోని తయారీ రంగ పరిశ్రమలకు స్థిరమైన, నాణ్యమైన నైట్రోజన్ గ్యాస్ సరఫరా అవుతుంది. ఒప్పందం మేరకు నోవా ఎయిర్ సంస్థ పారిశ్రామికవాడ అంతటా దశలవారీగా పైపులైను నిర్మాణం చేపట్టనుంది. ఈ ఒప్పందం శ్రీసిటీని ప్రపంచ స్థాయి పారిశ్రామిక మౌలిక సదుపాయాలకు నమూనాగా మార్చే తమ ప్రయాణంలో మరో ముందడుగుగా ఆ సంస్థ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి తెలిపారు. నోవా ఎండీ, సీఈవో గజానన్ నబార్ మాట్లాడుతూ.. యుటిలిటీ పైపులైను సదుపాయం అభివృద్ధి చెందిన దేశాల్లోని పారిశ్రామిక పార్కుల్లో సాధారణం కాగా, భారతదేశంలో ఈ తరహా ఒప్పందం ఇదే మొదటిసారని పేర్కొన్నారు.

# PRESS CLIPPINGS

| | | | | | |
|---|---|---|---|---|---|
| **Name of the newspaper:** | **VISALANDHRA** | **Date:** | **2025-07-25** | **Edition:** | TIRUPATI |
| **English translated title of news:** | Sri City signs agreement with Nova Air | | | | |
| **KEYWORDS** | - | | | | |

విశాలాంధ్ర

## 'నోవా ఎయిర్'తో శ్రీసిటీ ఒప్పందం

**- పారిశ్రామికవాడలో నైట్రోజన్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు**



విశాలాంధ్ర- సత్యవేడు: పారిశ్రామిక కేంద్రంలో ప్రపంచశ్రేణి మౌళిక సదుపాయాల కల్పనలో శ్రీసిటీ మరో ముందడుగు వేసింది.నైట్రోజన్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటులో భాగంగా నోవా ఎయిర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో శ్రీసిటీ ఒప్పందం కుదు ర్చుకుంది. దీని ద్వారా ఈ ప్రాంతం లోని తయారీ రంగ పరిశ్రమలకు స్థిరమైన,నాణ్యమైన నైట్రోజన్ గ్యాస్ సరఫరా అవుతుంది.ఒప్పందం మేరకు,నోవా ఎయిర్ సంస్థ స్వంతంగా పైప్‌లైన్ వ్యవస్థ ప్రణాళిక, నిర్మాణం,నిర్వహణ చేపడుతుంది. పారిశ్రామికవాడ అంతటా సమర్థవంతమైన గ్యాస్ పంపిణీని అనుమతిస్తూ అవసరమైన ప్రత్యేక హక్కులను కంపెనీకి మంజూ రు చేసింది. కొనసాగుతున్న పారిశ్రామిక కార్యకలాపాలకు అంతరాయం లేకుండా దశలవారీగా ఈ ప్రాజెక్ట్ అమలు చేయబడుతుంది.శ్రీసిటీని పారిశ్రామిక మౌళిక సదుపాయాలకు ఉత్తమ నమూనాగా మార్చే మా ప్రయాణంలో నోవాఎయిర్‌తో ఈ భాగస్వామ్యం మరో ముందడుగుగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో పేర్కొన్నారు.పరిశ్రమల అభివృద్ధికి ఆవిష్కరణ,సుస్థిరత,ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందించాలన్న తమ నిబద్ధతను ప్రతిబింబిస్తుం దన్నారు.ఈ ఒప్పందం పట్ల నోవా ఎయిర్ టెక్నాలజీస్ ఎండి, సీఈవో గజానన్ నబార్ సంతోషం వ్యక్తం చేశారు.యుటిలిటీ పైప్‌లైన్ నెట్‌వర్క్ సదుపాయం అభివృద్ధి చెందిన దేశాలలోని పారిశ్రామిక పార్కులలో సర్వ సాధారణమైనది కాగా, భారతదే శంలో ఈ తరహా చొరవ ఇదే మొదటిసారి కావచ్చని వ్యాఖ్యానిం చారు. వినియోగదారులకు స్థిరమైన, నాణ్యమైన గ్యాస్ సరఫరా పరిష్కా రాలను అందించడానికి, ఉత్పాదకతను పెంచడానికి ఈ వ్యూ హాత్మక భాగస్వామ్యం తమకు వీలు కల్పిస్తుందని పేర్కొ న్నారు. కీలకమైన ఈ సదుపాయం శ్రీసిటీ పారిశ్రామిక పర్యా వరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని పై రెండు సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రక్రియ పరిశ్రమల అవసరా లను తీర్చడంలో విశేషంగా ఉపయోగపడడంతో పాటు భవిష్యత్ పెట్టుబడులకు శ్రీసిటీని మరింత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మార్చేందుకు దోహదకారిగా మారుతుందని చెప్పొచ్చు.

# PRESS CLIPPINGS

| Name of the newspaper: | PRABHATHADARSINI | Date: | 2025-07-25 | Edition: | TIRUPATI Pg.7 |
|---|---|---|---|---|---|
| English translated title of news: | Key agreement between Sri City and Nova Air | | | | |
| KEYWORDS | - | | | | |

ప్రభాతదర్శిని
25/07/2025 | Page No: 7
epaper.prabhathadarsini.com

# శ్రీసిటీ - నోవా ఎయిర్ మధ్య కీలక ఒప్పందం




ప్రభాతదర్శిని, (తిరుపతి జిల్లా ప్రత్యేక ప్రతినిధి): శ్రీసిటీ పారిశ్రామిక వాడ మౌలిక వసతుల అభివృద్ధిలో మరో ముందడుగు వేసింది. నైట్రోజన్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటుకు నోవా ఎయిర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో శ్రీసిటీ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం నోవా ఎయిర్ సంస్థ స్వయంగా పైప్‌లైన్ నిర్మాణం, నిర్వహణ బాధ్యతలు చేపట్టనుంది. పారిశ్రామికవాడలోని తయారీ పరిశ్రమలకు స్థిరంగా, నాణ్యమైన నైట్రోజన్ గ్యాస్ సరఫరా చేయడానికి ఇది దోహదం చేస్తుంది. అవసరమైన ప్రత్యేక హక్కులు కూడా కంపెనీకి శ్రీసిటీ మంజూరు చేసింది.ప్రాజెక్ట్‌ను దశలవారీగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ శ్రీసిటీని ప్రపంచస్థాయి మౌలిక వసతులు కలిగిన పారిశ్రామిక వేదికగా తీర్చిదిద్దే దిశగా మరో ముందడుగు ఇది. ఈ ఒప్పందం, పరిశ్రమల సుస్థిర అభివృద్ధికి మద్దతు ఇస్తుంది అని పేర్కొన్నారు. నోవా ఎయిర్ ఎండి & సి ఈ ఓ గజానన్ నబార్ మాట్లాడుతూ, ఇతర దేశాల్లో సాధారణమైన గ్యాస్ పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను భారత్‌లో అమలు చేయడం వినూత్నం. ఇది వినియోగదారుల ఉత్పాదకతను పెంచడంలో దోహదం చేస్తుంది అన్నారు. ఈ ప్రాజెక్ట్, శ్రీసిటీ పారిశ్రామిక వాతావరణాన్ని బలోపేతం చేసి, భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించగలదని రెండు సంస్థలు అభిప్రాయపడ్డాయి.

# PRESS CLIPPINGS

| | | | | | |
|---|---|---|---|---|---|
| **Name of the newspaper:** | **KADILINCHE VAARTHA** | **Date:** | **2025-07-25** | **Edition:** | TIRUPATI Pg.5 |
| **English translated title of news:** | Sri City signs agreement with Nova Air | | | | |
| **KEYWORDS** | - | | | | |


కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

Kadilinche Vaartha Daily E-Paper - Bureau & CTO: Jodu Ramesh Kumar
25 Jul 2025 - Page 5


## 'నోవా ఎయిర్' తో శ్రీసిటీ ఒప్పందం.

### - పారిశ్రామికవాడలో నైట్రోజన్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు.

### - అత్యుత్తమ మౌలిక వసతుల కల్పనలో మరో ముందడుగు.




**శ్రీసిటీ కదిలించే వార్త/ జులై 24:** పారిశ్రామిక కేంద్రంలో ప్రపంచశ్రేణి మౌళిక సదుపాయాల కల్పనలో శ్రీసిటీ మరో ముందడుగు వేసింది. నైట్రోజన్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటులో భాగంగా నోవా ఎయిర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ తో శ్రీసిటీ ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా ఈ ప్రాంతంలోని తయారీ రంగ పరిశ్రమలకు స్థిరమైన, నాణ్యమైన నైట్రోజన్ గ్యాస్ సరఫరా అవుతుంది. ఒప్పందం మేరకు, నోవా ఎయిర్ సంస్థ స్వంతంగా పైప్‌లైన్ వ్యవస్థ ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణ చేపడుతుంది. పారిశ్రామికవాడ అంతటా సమర్థవంతమైన గ్యాస్ పంపిణీని అనుమతిస్తూ అవసరమైన ప్రత్యేక హక్కులను కంపెనీకి మంజూరు చేసింది. కొనసాగుతున్న పారిశ్రామిక కార్యకలాపాలకు అంతరాయం లేకుండా దశలవారీగా ఈ ప్రాజెక్ట్ అమలు చేయబడుతుంది.శ్రీసిటీని పారిశ్రామిక మౌళిక సదుపాయాలకు ఉత్తమ నమూనాగా మార్చే మా ప్రయాణంలో నోవా ఎయిర్‌తో ఈ భాగస్వామ్యం మరో ముందడుగుగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో పేర్కొన్నారు. పరిశ్రమల అభివృద్ధికి ఆవిష్కరణ, సుస్థిరత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందించాలన్న తమ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు.ఈ ఒప్పందం పట్ల నోవా ఎయిర్ టెక్నాలజీస్ గజానన్ నబార్ సంతోషం వ్యక్తం చేశారు. యుటిలిటీ పైప్‌లైన్ నెట్‌వర్క్ సదుపాయం అభివృద్ధి చెందిన దేశాలలోని పారిశ్రామిక పార్కులలో సర్వ సాధారణమైనది కాగా, భారతదేశంలో ఈ తరహా చొరవ ఇదే మొదటిసారి కావచ్చని వ్యాఖ్యానించారు. వినియోగదారులకు స్థిరమైన, నాణ్యమైన గ్యాస్ సరఫరా పరిష్కారాలను అందించడానికి, ఉత్పాదకతను పెంచడానికి ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం తమకు వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు.కీలకమైన ఈ సదుపాయం శ్రీసిటీ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని పై రెండు సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రక్రియ పరిశ్రమల అవసరాలను తీర్చడంలో విశేషంగా ఉపయోగపడడంతో పాటు భవిష్యత్ పెట్టుబడులకు శ్రీసిటీని మరింత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మార్చేందుకు దోహదకారిగా మారుతుందని చెప్పొచ్చు.

# PRESS CLIPPINGS

| | | | | | |
|---|---|---|---|---|---|
| Name of the newspaper: | CHITTOOR EXPRESS | Date: | 2025-07-25 | Edition: | TIRUPATI Pg.3 |
| English translated title of news: | Sri City signs agreement with Nova Air | | | | |
| KEYWORDS | - | | | | |

# 'నోవా ఎయిర్' తో శ్రీసిటీ ఒప్పందం

## పారిశ్రామికవాడలో నైట్రోజన్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు

## అత్యుత్తమ మౌళిక వసతుల కల్పనలో మరో ముందడుగు




శ్రీసిటీ, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 24: పారిశ్రామిక కేంద్రంలో ప్రపంచశ్రేణి మౌళిక సదుపాయాల కల్పనలో శ్రీసిటీమరో ముందడుగు వేసింది. నైట్రోజన్ గ్యాస్ పైప్ లైన్ ఏర్పాటులో భాగంగా నోవా ఎయిర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో శ్రీసిటీ ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా ఈ ప్రాంతంలోని తయారీ రంగ పరిశ్రమలకు స్థిరమైన, నాణ్యమైన నైట్రోజన్ గ్యాస్ సరఫరా అవుతుంది. ఒప్పందం మేరకు, నోవా ఎయిర్ సంస్థ స్వంతంగా పైప్‌లైన్ వ్యవస్థ ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణ చేపడుతుంది. పారిశ్రామికవాడ అంతటా సమర్థవంత మైన గ్యాస్ పంపిణీని అనుమతిస్తూ అవసరమైన ప్రత్యేక హక్కులను కంపెనీకి మంజూరు చేసింది. కొనసాగుతున్న పారిశ్రామిక కార్యకలాపాలకు అంతరాయం లేకుండా దశలవారీగా ఈ ప్రాజెక్ట్ అమలు చేయబడుతుంది. శ్రీసిటీని పారిశ్రామిక మౌళిక సదుపాయాలకు ఉత్తమ నమూనాగా మార్చే మా ప్రయాణంలో నోవా ఎయిర్‌తో ఈ భాగస్వామ్యం మరో ముందడుగుగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో పేర్కొన్నారు. పరిశ్రమల అభివృద్ధికి ఆవిష్కరణ, సుస్థిరత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందించాలన్న తమ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ ఒప్పందం పట్ల నోవా ఎయిర్ టెక్నాలజీస్ ఎండిసీఈఓ గజానన్ నబార్ సంతోషం వ్యక్తం చేశారు. యుటిలిటీ పైప్‌లైన్ నెట్‌వర్క్ సదుపాయం అభివృద్ధి చెందిన దేశాలలోని పారిశ్రామి కపార్కులలో సర్వ సాధారణమైనది కాగా, భారతదేశంలో ఈ తరహా చొరవ ఇదే మొదటిసారి కావచ్చని వ్యాఖ్యానించారు. వినియోగదారులకు స్థిరమైన, నాణ్యమైన గ్యాస్ సరఫరా పరిష్కారాలను అందించడానికి, ఉత్పాద కతను పెంచడానికి ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం తమకు వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. కీలకమైన ఈ సదుపాయం శ్రీసిటీ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని పై రెండు సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రక్రియ పరిశ్రమల అవసరాలను తీర్చడంలో విశేషంగా ఉపయోగపడడంతో పాటు భవిష్యత్ పెట్టుబడులకు శ్రీసిటీని మరింత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మార్చేందుకు దోహదకారిగా మారుతుందని చెప్పొచ్చు.

| SRI CITY | PRESS CLIPPINGS | | | | |
|---|---|---|---|---|---|
| **Name of the newspaper:** | **SAKSHI** | **Date:** | **2025-07-25** | **Edition:** | TIRUPATI |
| **English translated title of news:** | Nitrogen gas pipeline to be installed in Sri City | | | | |
| **KEYWORDS** | - | | | | |

సాక్షి

# శ్రీసిటీలో నైట్రోజన్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు

## నోవా ఎయిర్‌తో కీలక ఒప్పందం

**శ్రీసిటీ (వరదయ్యపాళెం):** పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధిలో శ్రీసిటీ మరో కీలక ముందడుగు వేసింది. నైట్రోజన్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు కోసం నోవా ఎయిర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో గురువారం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా శ్రీసిటీలోని తయారీ రంగ పరిశ్రమలకు స్థిరమైన, నాణ్యమైన నైట్రోజన్ గ్యాస్ సరఫరా అవుతుంది. ఒప్పందం ప్రకారం ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణసహా పైప్‌లైన్ వ్యవస్థను నోవా ఎయిర్ పర్యవేక్షిస్తుంది. ఈ సందర్భంగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ, 'ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో శ్రీసిటీని పరిశ్రమలకు ఉత్తమ గమ్య స్థానంగా తీర్చిదిద్దే దిశగా ఈ భాగస్వామ్యం కీలకమైనది,' అని పేర్కొన్నారు. నోవా ఎయిర్ ఎండీ, సీఈఓ గజానన్ నబార్ మాట్లాడుతూ, 'యుటిలిటీ పైప్‌లైన్ నెట్‌వర్క్ అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణంగా ఉంటే, భారతదేశంలో ఇదే మొదటి ప్రాజెక్ట్ కావచ్చు'' అని అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా పరిశ్రమల ఉత్పాదకత

# PRESS CLIPPINGS

| Name of the newspaper: | SWARNASAGARAM | Date: | 2025-07-25 | Edition: | TIRUPATI |
|---|---|---|---|---|---|
| English translated title of news: | Sri City signs agreement with Nova Air | | | | |
| KEYWORDS | - | | | | |

ప్రశ్నించు – ప్రమాదించు
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

# 'నోవా ఎయిర్' తో శ్రీసిటీ ఒప్పందం

## – పారిశ్రామికవాడలో నైట్రోజన్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు

## – అత్యుత్తమ మౌళిక వసతుల కల్పనలో మరో ముందడుగు

శ్రీసిటీ,స్వర్ణ సాగరం జూలై 24, 2025:

పారిశ్రామిక కేంద్రంలో ప్రపంచశ్రేణి మౌళిక సదుపాయాల కల్పనలో శ్రీసిటీ మరో ముందడుగు వేసింది. నైట్రోజన్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటులో భాగంగా నోవా ఎయిర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ తో శ్రీసిటీ ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా ఈ ప్రాంతంలోని తయారీ రంగ పరిశ్రమలకు స్థిరమైన, నాణ్యమైన నైట్రోజన్ గ్యాస్ సరఫరా అవుతుంది. ఒప్పందం మేరకు, నోవా ఎయిర్ సంస్థ స్వంతంగా పైప్‌లైన్ వ్యవస్థ ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణ చేపడుతుంది. పారిశ్రామికవాడ అంతటా సమర్థవంతమైన గ్యాస్ పంపిణీని అనుమతిస్తూ అవసరమైన ప్రత్యేక హక్కులను కంపెనీకి మంజూరు చేసింది. కొనసాగుతున్న




పారిశ్రామిక కార్యకలాపాలకు అంతరాయం లేకుండా దశలవారీగా ఈ ప్రాజెక్ట్ అమలు చేయబడుతుంది.శ్రీసిటీని పారిశ్రామిక మౌళిక సదుపాయాలకు ఉత్తమ నమూనాగా మార్చే మా ప్రయాణంలో నోవా ఎయిర్‌తో ఈ భాగస్వామ్యం మరో ముందడుగుగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో పేర్కొన్నారు. పరిశ్రమల అభివృద్ధికి ఆవిష్కరణ, సుస్థిరత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందించాలన్న తమ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ ఒప్పందం పట్ల నోవా ఎయిర్ టెక్నాలజీస్ MD & CEO గజానన్ నబార్ సంతోషం వ్యక్తం చేశారు. యుటిలిటీ పైప్‌లైన్ నెట్‌వర్క్ సదుపాయం అభివృద్ధి చెందిన దేశాలలోని పారిశ్రామిక పార్కులలో సర్వ సాధారణమైనది కాగా, భారతదేశంలో ఈ తరహా చొరవ ఇదే మొదటిసారి కావచ్చని వ్యా ఖ్యానించారు. వినియోగదారులకు స్థిరమైన, నాణ్యమైన గ్యాస్ సరఫరా పరిష్కారాలను అందించడానికి, ఉత్పాదకతను పెంచడానికి ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం తమకు వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. కీలకమైన ఈ సదుపాయం శ్రీసిటీ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని పై రెండు సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రక్రియ పరిశ్రమల అవసరాలను తీర్చడంలో విశేషంగా ఉపయోగపడడంతో పాటు భవిష్యత్ పెట్టుబడులకు శ్రీసిటీని మరింత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మార్చేందుకు దోహదకారిగా మారుతుందని చెప్పొచ్చు.

2025-07-25
https://epaper.swarnasagaram.in/

| | PRESS CLIPPINGS | | | | |
|---|---|---|---|---|---|
| **Name of the newspaper:** | **NEWS 99** | **Date:** | **2025-07-25** | **Edition:** | TIRUPATI Pg.5 |
| **English translated title of news:** | Sri City signs agreement with Nova Air | | | | |
| **KEYWORDS** | - | | | | |

# 'నోవా ఎయిర్' తో శ్రీసిటీ ఒప్పందం




**- పారిశ్రామికవాడలో నైట్రోజన్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు**

**- అత్యుత్తమ మౌళిక వసతుల కల్పనలో మరో ముందడుగు**

**శ్రీసిటీ ప్రతినిధి న్యూస్ 99 :** పారిశ్రామిక కేంద్రంలో ప్రపంచశ్రేణి మౌళిక సదుపాయాల కల్పనలో శ్రీసిటీ మరో ముందడుగు వేసింది. నైట్రోజన్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటులో భాగంగా నోవా ఎయిర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ తో శ్రీసిటీ ఒప్పందం కుదుర్చుకుంది.దీని ద్వారా ఈ ప్రాంతంలోని తయారీ రంగ పరిశ్రమలకు స్థిరమైన, నాణ్యమైన నైట్రోజన్ గ్యాస్ సరఫరా అవుతుంది. ఒప్పందం మేరకు, నోవా ఎయిర్ సంస్థ స్వంతంగా పైప్‌లైన్ వ్యవస్థ ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణ చేపడుతుంది.పారిశ్రామికవాడ అంతటా సమర్థవంతమైన గ్యాస్ పంపిణీని అనుమతిస్తూ అవసరమైన ప్రత్యేక హక్కులను కంపెనీకి మంజూరు చేసింది. కొనసాగుతున్న పారిశ్రామిక కార్యకలాపాలకు అంతరాయం లేకుండా దశలవారీగా ఈ ప్రాజెక్ట్ అమలు చేయబడుతుంది.శ్రీసిటీని పారిశ్రామిక మౌళిక సదుపాయాలకు ఉత్తమ నమూనాగా మార్చే మా ప్రయాణంలో నోవా ఎయిర్‌తో ఈ భాగస్వామ్యం మరో ముందడుగుగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో పేర్కొన్నారు. పరిశ్రమల అభివృద్ధికి ఆవిష్కరణ, సుస్థిరత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందించాలన్న తమ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు.ఈ ఒప్పందం పట్ల నోవా ఎయిర్ టెక్నాలజీస్ ఎండి %�c% సి ఈఓ గజానన్ నబార్ సంతోషం వ్యక్తం చేశారు. యుటిలిటీ పైప్‌లైన్ నెట్‌వర్క్ సదుపాయం అభివృద్ధి చెందిన దేశాలలోని పారిశ్రామిక పార్కులలో సర్వ సాధారణమైనది కాగా, భారతదేశంలో ఈ తరహా చొరవ ఇదే మొదటిసారి కావచ్చని వ్యాఖ్యానించారు. వినియోగదారులకు స్థిరమైన, నాణ్యమైన గ్యాస్ సరఫరా పరిష్కారాలను అందించడానికి, ఉత్పాదకతను పెంచడానికి ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం తమకు వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు.కీలకమైన ఈ సదుపాయం శ్రీసిటీ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని పై రెండు సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రక్రియ పరిశ్రమల అవసరాలను తీర్చడంలో విశేషంగా ఉపయోగపడడంతో పాటు భవిష్యత్ పెట్టుబడులకు శ్రీసిటీని మరింత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మార్చేందుకు దోహదకారిగా మారుతుందని చెప్పొచ్చు.